క్లుప్తంగా

అంగన్‌వాడీ ఆయా పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

వై.రామవరం: మండలంలోని బొడ్డగండి పంచాయతీ డొంకరాయి గ్రామంలోని రెండవ అంగన్‌వాడీ సెంటర్‌లో ఖాళీగా ఉన్న ఆయా పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు చింతూరు ఐసీడీఎస్ సీడీపీవో విజయగౌరి మంగళవారం తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన, 2023 జులై 1వ తేదీనాటికి 21 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. ఎస్టీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థి ఆ గ్రామంలోని కోడలై ఉండాలని, ఫిబ్రవరి 10వ తేదీలోపు దరఖాస్తులను చింతూరు ఐసీడీఎస్ కార్యాలయానికి అందించాలని పేర్కొన్నారు. మిగతా వివరాలకోసం చింతూరు ఐసీడీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

పార్టీ ఆదేశాలకు కట్టుబడి పనిచేయాలి


ఎంపీపీ ఉషారాణి

అరకులోయ రూరల్: వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి పనిచేయాలని, టిక్కెట్ ఇచ్చిన అభ్యర్థి విజయానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ ఉషారాణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో రెండో సారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో సత్యనారాయణ

గూడెంకొత్తవీధి: పెదవలసలో మంగళవారం పీఆర్‌టీయూ 2024 క్యాలెండర్‌ను ఎంఈవో తగ్గి సత్యనారాయణ ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఈకార్యక్రమం నిర్వహించారు. పీఆర్‌టీయూ మండల నాయకుడు కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ వేగవంతం


సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో బాపన్నదొర

అడ్డతీగల: సచివాలయ ఉద్యోగులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ఎంపీడీవో కె.బాపన్నదొర అన్నారు. సచివాలయాల్లోని వివిధ విభాగాల ఉద్యోగులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు ఇకేవైసీ నూరుశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎస్‌బీఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


వై.రామవరం ఎస్‌బీఐ వద్ద నిర్వహించిన కళాజాత

వై.రామవరం: భారతీయ స్టేట్‌బ్యాంకు (ఎస్‌బీఐ) అందిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్‌బీఐ మేనేజర్ నాగరాజు తెలిపారు. స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద విభూతి బ్రదర్స్ ఆధ్వర్యంలో మంగళవారం కళాజాత నిర్వహించి, ఎస్‌బీఐ సేవలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి,సురక్షా యోజన తదితర సేవలపై అవగాహన కల్పించినట్టు మేనేజర్ నాగరాజు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నానిబాబు, వీరరాజు పాల్గొన్నారు.

అందుబాటులో పోటీ పరీక్షల పుస్తకాలు

హుకుంపేట: స్థానిక గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్, పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు,నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి మానసా తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గ్రూప్–1,2 తో పాటు అన్ని రకాల పోటీ పరీక్షల మెటీరియల్ అందుబాటులో ఉన్నట్టు చెప్పారు.

సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయి


సిద్ధం పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు


గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి దోహదపడతాయని ఆ పార్టీ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలోని మారుమూల అయినాడ, సలుగు పంచాయతీల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసొచ్చినా వైఎస్సార్‌సీపీదే విజయమని చెప్పారు. సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా అందాలంటే ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. అనంతరం సిద్ధం పేరిట ముద్రించిన కరపత్రాలను ప్రదర్శించారు.

మహాత్మునికి ఘన నివాళి : గ్రామసచివాలయ ఆవరణంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి విశ్వేశ్వరరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వనుగు బసవన్న దొర, స్థానిక సర్పంచ్ ఈశ్వరరావు, ఎంపీటీసీ ఎర్రయమ్మ, సర్పంచులు రాంబాబు, అప్పలకొండ ,కృష్ణ, ఎంపీటీసీ గంగరాజు, నాయకుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి


గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ అనూషదేవి


చినమట్టపల్లి ఎంపీపీ పాఠశాలలో నివాళి అర్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

చింతపల్లిరూరల్: గాంధీ మార్గంలో అందరూ నడవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీపీ అనూషదేవి అన్నారు. మహాత్ముని వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏవో రవీంద్ర, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, ఎంపీటీసీ ధారలక్ష్మి, జేఈలు బాలకిశోర్, స్వర్ణలత, కార్యదర్శులు శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌పురం: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు పాఠశాల దశనుంచే విద్యార్థులు కృషి చేయాలని చినమట్టపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎస్.నాగేశ్వరరావు తెలిపారు. మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పాఠశాలలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గాంధీజీ మత సామరస్యం కోసం కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు టి.విజయకుమారి పాల్గొన్నారు.

ముళ్లపొదలతో పొంచి ఉన్న ప్రమాదం


గౌరీదేవిపేట మలుపు వద్ద ప్రమాదభరింతగా ఉన్న ముళ్లపొదలు

ఎటపాక: భద్రాచలం, కూనవరం ప్రధాన రహదారి పలుచోట్ల ప్రమాద భరితంగా ఉంది. రహదారి పక్కన ముళ్లపొదలు పెరిగిపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని గౌరీదేవిపేట బస్టాండ్ సమీపంలో మలుపు వద్ద ముళ్ల పొదలు పెరగడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడక వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. అసలే మలుపు, ఆపై ముళ్ల పొదలుతో ఇబ్బంది పడుతూ వాహనాలు నడపాల్సిన పరిస్థితి. ఉదయం, సాయంత్రం వేళ పాపికొండల విహారయాత్రకు వెళ్లి వచ్చే వారి వాహనాలతో ఈ రహదారి రద్దీగా ఉంటుంది. అయితే గన్నవరం నుంచి నందిగామ వరకు పలు చోట్ల రహదారిని మూసేసే విధంగా ముళ్లపొదలు పెరిగాయి. ఈమలుపు వద్ద ఇటీవల పలు ప్రమాదాలు జరిగి పలువురు తీవ్రంగా గాయపడిన ఘటనలు ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ముళ్లపొదలను తొలగించాలని వాహనచోదకులు కోరారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

● జి.మాడుగుల సీఐ రమేష్‌కుమార్


మాట్లాడుతున్న సీఐ రమేష్‌కుమార్

పెదబయలు: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని జి.మాడుగులు సీఐ రమేష్‌కుమార్ కోరారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని తెలిపారు. గంజాయి సాగు,రవాణా నేరమని, గ్రామాల్లో ఎవరైన గంజాయి సాగు చేస్తుంటే సమాచారం అందించాలన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఐ పులి మనోజ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ మల్లికార్జున్

ముంచంగిపుట్టు: రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, వారికి అన్ని విధాలుగా సహాయం చేస్తోందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ మల్లికార్జున్ అన్నారు. మండలంలోని దారెల పంచాయతీ మురళిపుట్టు, జోక్రిపుట్టు గ్రామాల్లో మంగళవారం 51మంది గిరిజన రైతులకు భూ హక్కు పట్టాలను ఎంపీటీసీ, రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ గిరిజన రైతులు ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో శ్రీనివాస్‌పడాల్, వీఆర్‌ఏ లోహితాష్, వార్డు మెంబర్ గణపతి,వైఎస్సార్‌సీపీ నేతలు సన్యాసిరావు, తిరుపతి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ సంపదగా ఆచారాలు


రాజులుబాబు పండగకు హాజరైన మాజీ మంత్రి వైఎస్సార్‌సీపీ నాయకుడు పసుపులేటి బాలరాజు

గూడెంకొత్తవీధి: తరతరాల నుంచి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలు భావితరాలకు వారసత్వ సంపద అని, వాటిని తప్పక ఆచరించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పసుపులేటి బాలరాజు అన్నారు. మండలంలోని పాతవీధి గ్రామంలో మంగళవారం గ్రామస్తులు రాజులుబాబు పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బాలరాజు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణ, శ్రీకాంత్, ఈశ్వర్‌ప్రసాద్, మధుమోహన్, శ్రీరామూర్తి, కోరాబు శ్రీను, నాడెలి ప్రకాష్, చిన్ని, దారబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఎం చర్చా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందన


చర్చా కార్యక్రమానికి హాజరైన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు

వై.రామవరం: న్యూఢిల్లీలో ఈనెల 29న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న పి.యర్రగొండ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులను పలువురు అభినందించారు. మన రాష్ట్రంలో ఏకలవ్య పాఠశాలల నుంచి ఈకార్యక్రమానికి 10 మంది ఎంపిక కాగా, వారిలో నలుగురు 10వ తరగతి విద్యార్థులు తమ పాఠశాలకు వారని చెందిన పి.యర్రగొండ ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ తెలిపారు. చర్చలో పాల్గొన్న విద్యార్థులు కుంచే మనిదీప్, వేమ లక్ష్మణరెడ్డి, పండ రాహుల్‌దొర, పండు లోవ వెంకట కిషోర్‌లను ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణతోపాటు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

2, 3 తేదీల్లో ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు

అనంతగిరి: స్థానిక జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు వచ్చేనెల 2న విలువలు మానవీయ సంబంధాలు, 3న పర్యావరణ పరిరక్షణపై పరీక్షలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ రెండు పరీక్షలకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష ఉంటుందన్నారు.

నేడు వారపు సంత

దుంబ్రిగుడ: మండలంలోని కించుమండలో బుధవారం వారపు సంత జరుగుతుంది. ఈ సంతలో కాయగూరలు, కొండచీపుళ్లు, అటవీ ఉత్పత్తులు లభిస్తాయి.

పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యం


వైద్యశిబిరంలో కళ్లద్దాలు అందజేస్తున్న వైద్య సిబ్బంది

కూనవరం: పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియా దాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు తెలిపారు. పోచవరం సచివాలయంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కూనవరం పీహెచ్‌సీ వైద్యాధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు మంచి స్పందన వస్తోందన్నారు. ఈ వైద్యశిబిరంలో 153 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేసినట్టు డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ గారపాటి వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ వాసం శ్రీను, డెర్మటాలజిస్ట్ డాక్టర్ శేషిరెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ మహేష్, డాక్టర్ రాజీవ్, ఆప్తాలమిక్ అసిస్టెంట్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆచారాలను కాపాడుకోవాలి


హుకుంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

హుకుంపేట: గిరిజన సంస్కృతి, ఆచార వ్యవహారాలు,పండగలు, కట్టుబాట్లను కాపాడుకోవాలని బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర మేధావుల విభాగం కన్వీనర్ కురుసా పార్వతమ్మ అన్నారు. తూర్పు కనుమల గిరిజన సాంస్కృతిక యాత్రలో భాగంగా వనవాసి కల్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో హుకుంపేటలో మంగళవారం సమావేశం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. వనవాసి కల్యాణ ఆశ్రమం , విజయనగరం గిరిజన విశ్వవిద్యాలయం సంయుక్తంగా తూర్పు కనుమల గిరిజన సాంస్కృతి పరిరక్షణ యాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, మఠం సర్పంచ్ శాంతకుమారి,నాయకులు లకే భాస్కరరావు, జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, కార్యదర్శి జన్ని చిన్నతల్లి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్యకొండబాబు, వనవాసి కల్యాణ్ ఆశ్రమం ప్రతినిధులు శివ, మానస, నాగేశ్వరరావు, కాంతిరాజు, గాసన్న, సురేష్ పాల్గొన్నారు.

హోరాహోరీగా ఎడ్లబళ్ల పరుగు పోటీలు


పరుగు తీస్తున్న గిత్తలు

మాడుగుల: జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పోటీలు హోరాహోరీగా సాగాయి. మంగళవారం వాడపాడులో రాములోరి తీర్థం సందర్భంగా ఈ పోటీలు నిర్వహించారు. ముందుగా ఉదయం నుంచి గ్రామస్తులను సీతా రాములను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మహిళల కోలాటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

వైభవంగా మరిడిమాంబ తీర్థ మహోత్సవం


అమ్మవారికి పూజలు చేస్తున్న సర్పంచ్ పైడితల్లమ్మ

కె.కోటపాడు: రొంగలినాయుడుపాలెంలో మరిడిమాంబ తీర్థమహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున బంధువులు, స్నేహితుల రాకతో గ్రామంలో సందడి నెలకొంది. అమ్మవారికి జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, సర్పంచ్ పైల పైడితల్లమ్మ, కోటేశ్వరరావు, ఎంపీటీసీ గొర్రుపోటు రామలక్ష్మి, యడ్ల వెంకటరావు తదితరులు పూజలు చేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఏజెన్సీలో మాదిగల సమస్యలు పరిష్కరించాలి

రంపచోడవరం: ఏజెన్సీలో మాదిగల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఫర్ మాదిగాస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ పీవో కార్యాలయం ఎదుట ధర్నా, ర్యాలీ నిర్వహించారు. అనంతరం రంపచోడవరం సెంటర్‌లో గల అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. సమస్యలపై ఇంటర్నేషనల్ అధ్యక్షుడు గెడ్డం బాపిరాజు మాట్లాడుతూ ఏజెన్సీలోని మాదిగలను వాల్మీకులుగా గుర్తిస్తేనే అసలైన సామాజిక న్యాయం జరిగినట్టన్నారు. దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య తదితరులు మాట్లాడారు.

బాలికల వసతి గృహాన్ని ప్రారంభించాలి

ముంచంగిపుట్టు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలిక వసతి గృహాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విద్యార్థులు ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. వసతి గృహం నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రారంభించక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ మండల నాయకులు కామేష్,రోహిణి,మేఘన,అనురాధలు పాల్గొన్నారు.

వైద్యరంగానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం


అర్బన్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

అర్బన్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : పేదలకు వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధి గవరవీధి, బలిఘట్టంలో రూ.2.10 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమంతో పాటు విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ప్రజల చెంతకే వైద్య సేవలు తీసుకువెళ్లాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా పీహెచ్‌సీలు, అర్బన్ హెల్త్‌సెంటర్లను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు ఇంత మేలు చేస్తున్న ప్రభుత్వానికి మీ అందరి సహకారం అందించాలన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎ.హేమంత్ మాట్లాడుతూ ఎక్కడకు వెళ్లకుండా ఉన్నచోటే వైద్య సేవలు పొందవచ్చన్నారు. అర్బన్‌హెల్త్ సెంటర్లలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు సేవలు అందిస్తారన్నారు. 172 రకాల మందులను ఉచితంగా అందిస్తామన్నారు. అవసరమైన రోగులకు 63 రకాల టెస్టులు నిర్వహిస్తారన్నారు. స్పెషలిస్టుల సర్వీస్సులు అవసరమైన వారికి టెలీ మెడిసిన్ హబ్ ద్వారా డాక్టర్లను సంప్రదించి రోగికి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, అప్పలనాయుడు, వార్డు కౌన్సిలర్ యాదగిరి మణి, దాడి కృష్ణవేణి, బుల్లిదొర, మాజీ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, ఏఎంసీ చైర్మన్ మక్ల గణేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చూచుకొండలో ఘనంగా వైఎస్సార్ తీర్థం


రాజన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్


ఆకట్టుకున్న కోలాటం ప్రదర్శన

మునగపాక : మండలంలోని చూచుకొండలో మంగళవారం మహానేత వైఎస్సార్ తీర్థం ఘనంగా జరిగింది. ఏటా జనవరి 30వ తేదీన తీర్థం నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది కూడా గ్రామస్తులు వైఎస్సార్ తీర్థాన్ని ఘనంగా నిర్వహించారు. మహానేత రాజన్న విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానేత రాజన్న హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరిందన్నారు. రాజన్న ఆశయ సాధనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.

కార్యక్రమంలో పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి పెంటకోట హరేరామ, ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్‌కుమార్,మాజీ ఎంపీటీసీ పెంటకోట అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుంట్ల అప్పారావు, రాయి బుజ్జి, కృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మహిళల కోలాటం అందరినీ ఆకట్టుకుంది.

రక్తదానం ప్రాణదానంతో సమానం


రక్తదానమిచ్చిన గృహిణి గొల్లవిల్లి జానకికి ధ్రువీకరణ పత్రం ఇస్తున్న నిర్వాహకులు

యలమంచిలి రూరల్ : ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం అనే నినాదంతో యలమంచిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం తుని మదర్ బ్లడ్ సెంటర్ పర్యవేక్షణలో జరిగింది. మొత్తం 30 మంది స్వచ్ఛందంగా శిబిరానికి వచ్చి రక్తదానం ఇచ్చారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెలకొల్పి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి సమాయత్తమౌతున్నారు. రక్తదాతలకు మదర్ బ్లడ్ సెంటర్ సంస్థ ధ్రువీకరణ పత్రాలను అందజేసింది. రక్తదానం సేవ మాత్రమే కాదని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుంచుకోవాలని యలమంచిలి ఎంఈవో మీనాక్షి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యవతి, విశ్రాంత అధ్యాపకుడు ఆదారి పూరీ జగన్నాథం, రమణ మాస్టారు అభిప్రాయపడ్డారు.